
# ఎలక రేకలు

## వంగపండు ప్రసాదరావు



పెద్దాపురం పెద్ద గ్రామం ఆ గ్రామ పంచాయితీలో. ఆ వూరుకు నాలుగైదు ఫర్లాంగుల దూరంలో "గదబొలస" వుంది. ఆ పెద్దాపురం మొగని పెద్ద పనుకుంది. ఆ పెద్ద పనుకు దిగుడు దిగగానే పాటి గుడ్డెల పర కనిపిస్తాది. ఆ పాటి గుడ్డల్ని - పంచి పెడుతూ అడ్డా దిడ్డంగా వున్న పిల్లగట్టులమీద అక్కడక్కడా తాటి చెట్లూ - ఈత తుప్పలూ కనిపిస్తుంటాయి.

ఆ తాటిచెట్లు కొన్ని దాటేక. జూవి మావిడితోట తగుల్తాది ఆ మావిడి తోటకి అటేంక జేస నీటగోర్జి ఎదురవుతాది. ఆ నీటిగోర్జి లోపువెళ్లి కొంతదూరం నడిసెల్తే అక్కడున్న "గదబొలస" కనిపిస్తాది.

ఆ గదబొలసలోను ఎక్కువగా నక్కలోలూ, కంగరోలూ, వుప్పరోలూ. రెల్లోలూ, గదబోలూ చిన్నచిన్న పాక

---

**కష్టపడేవాడు సంపాదించకూడదు**
**సంపాదించేవాడు కష్టపడరాదు**
**ఈ అన్యాయం ఇంకానా ?**
**'ఇకపై సాగదు' అంది ఆగ్రహించిన న్యాయం.**

---

లేసుకోని ఆ పాకలమీద చెరుకుసోరు నేసుకోని గుంపుగా, గుట్టుగా బతుకుతుంటారు.

ఈలంతా పెద్దాపురం యెజుమానోలు కాడా అక్కడ బూసులు నోల్లుకాడా. ధనము నోల్లు కాడా — కూలికనీ- గుత్తకనీ - మగతాలకనీ - వప్పందా లొప్పుకోని ఆల పొలాల్లోను నూతులు తవ్వడం, చెరుకు తోటలో దిబవెయ్యడం చెరువుగట్టులు పొయ్యడం. మెరకలుమీద తుప్పలూ డొంకలు తియ్యడం. బంటాలు తవ్వడం. బట్టెలు ఎయ్యడం లాంటి కష్టమైన పనులు చేస్తుంటారు.

ఏ పనీ,పాటూ లేనికాలంలో కౌజులూ. గువ్వలూ. పూరిడిపిట్టలూ. గొలకనకోలూ. గూలకొంగలూ. నీటిబాతులూ. బులిబిచ్చికలూ లాంటి పక్షుల్ని వేటాడి - వుర్లేసి పట్టడం. ఆ పిట్టల్ని కలవారికి అమ్ముకోని ఆ డబ్బుల్తోని బియ్యం గింజలు కొనుకోని ఒక్కొక్కపూట వండుకు తింటారు.

ఆ పక్షులు ఒక వేల దొరకక పోతే...! భూమిమీద, అడవి తుప్పల్లోనూ, మెరక

డొం... సూ ఉసుళ్ళూ. ముంగిలూ. బండిగొర్కులూ. ఎక్కడైనా వెటాడి వాటి మాంసపు శెర్మాలూ. నాయిరాలమ లనమేుళు నొప్పులకి అమ్ముతుంటారు మరికొందరు. అడివిలోను ఉల్లిపాములూ— పసరిక పాములూ, కొండ సెలక పాములూ అతి నేర్పుగా వేటాడి- ఆటి శెర్మాలుతీసి- పట్నం పటుకువెళ్ళి అమ్ముతుంటారు.

ఇలాటోలందరూ కిర్సనూనీ. పప్పు. వుప్పు. బియ్యం, బెల్లం. చింతపండూ లాంటి దినుసులు కొనుకోడానికి పెద్దాపురం వస్తుంటారు. హరికథలైనా. బుర్రకథలైనా డ్రామాలైనా, పెదాపురం వస్తుంటారు నాగలికైనా నక్కకైనా, దుక్కకైనా, కొడవలి కక్కుకైనా పెద్దాపురం వస్తుంటారు.

ఈలంతా వుండటం గదబొలసలోనైనా ఆల అవుసరాలన్నీ-ఆల పనులన్నీ చివరికి ఆల బతుకు బతుకంతా పెద్దాపురం పెద్ద మనుసుల్తోని. పెద్దాపురం సావుకారుల్తోనీ పెద్దాపురం నాయుడు కర్నాల్తోనీ, ఆలు రాసిచ్చిన రశీదుల్తోనీ- ప్రోనోటు బాకీలు తోనీ, వడ్డీ అప్పులతోని- సచ్చినవరకూ ఆల మెడకి కన్నేసి కటినట్టూ. తుమ్మబంక తోని అంటించినట్టూ అంటుకోయుంటాది.

ఒక పెద దేశానికి చిన్నదేశం బానిస ఒక సిటీకి- టౌను బానిస- ఒక టౌనుకు ఒక గ్రామం బానిస- అలాంటి గ్రామానికి "వలస" బానిస. అలాంటి వలసే ఈ గద బొలస. అని వలసంటూ ఒకటుందని తెలిసినోలుకు తెలుసాది

అయితే గదిబోలూ కొండోలూ. కోదోలూ వున్నోలు - సొమ్ము వుత్తనే అనుభవించడానికి ఇష్టపడరు ఆ మడిగట్టు ఎవరు తవ్వినా - ఆ మడి తొలకరి కాలంలోను సాగుజేసి - బాగుచేసి వరినాట్లు నాటటప్పుడు. ఆ మడిగట్టు చుట్టూ బొంగులు పడకుండా- పారపని చెయ్యడానికి కూలి పుచ్చుకోకుండా- ఆ రోజున సాయం నికెల్తారు.

అలా ఎవరైతే ఆ పని సమయంలో ఎవ్రు పని చేస్తాడో ఆ వ్యక్తే ఆ తరువాత ఆ గట్టు తవ్వుకోవాలి.

అయితే ఈ పెద్ద బుగత - పెద్ద మడి దమ్ము పట్టేటప్పుడు, ప్రతి ఏడాది గదబసిన్నోడు ఎటికి రావడం. ఆ తరువాత ఆగట్టు తవ్వుకోవడం వారిసీకం అయిపోయింది.

అందుకే గదబ సిన్నోడు మనసులోను మరే.ఎరా-పొరా పెట్టుకోకుండా తన లుంగీపంచి కచ్చకట్టుకట్టి. పైమీగ గావంచే తలపాగ చుట్టి. గుణపావుతీసి ఆ గట్టుమీద బీట్లు తేరున్న చోటు చూసి




డిసెంబరు పదవ తేదీన మద్రాసులోని విల్లివాకం తెలుగు పఠన మందిరం 16 వ వార్షికోత్సవం జరుపుతున్న సందర్భంలో ప్రసంగిస్తున్న డాక్టర్ ముద్దు కృష్ణారెడ్డి వేదికనలంకరించిన రమాప్రభ. నాగభూషణం అప్పారావు. తదితరులు

"గుభీ" మని ఒక్కపోటు పొడిసేసు ఆ పోటుకి తట్టడు మన్నుపెల్ల తలక్రిందులై పడింది.

కుక్కలు 'కుయ్-కుయ్' మని ఆ గట్టు కన్నాలెల్ల ఎదొచ్చినా పట్టేడానికి అక్కడి కక్కడే కుమ్ములాడుతున్నాయి

ఇదంతా సిగరెటు కాలుస్తూ చూస్తున్న చిన్న బుగత ఆగట్టు గదబ సిన్నోడు తవ్వుతాడని తెలిసి, తాపీగ నడిసి వస్తున్నాడు.

గదబ సిన్నోడు మాత్రం ఆడి తను సంతా ఆ గట్టు రాకల్లోను ఎలుకలు దాచుకున్న వరెన్నులు మీద వున్నందున ఆడి పక్కలెల్లి పామెల్లి పోయినా పట్టించు లేకుండా మట్టి పెల్లలు తవ్వుతూనేవున్నాడు.

"గట్టు తవ్వడం ఆపురా," అన్నాడు సిన్నోడు ఎనకాల నిలబడ్డ చిన్న బుగత.

"అదుగొండి బావూదారి దాపెలి పొండి" అన్నాడు తలతిప్పకుండా బెడలు సిదగ బొడుస్తూ సిన్నోడు

'నువ్వు నేరం చేస్తున్నావురా సిన్నోడా' గొంతు బొంగురుబెట్టి అన్నాడు చిన్న బుగత.

ఆ మాట వినగానే గదబసిన్నోడు "ఎవరో- ఏటో- అని ఆశ్చర్యంతో పైకి చూసేడు.

"గట్టు తవ్వుకోడం నేరమేటి బావూ? మీరు పట్నంలోను నదువుకున్న కానించీ- చునూరు సంగతే మరిసివున్నారు. మాకీ పని ఈ పొద్దు కొత్తా ఏటి బావూ? ఈ నోకం పుటిన కానించీ- మాకిదే బతుకు" అని తనపని మల్లీ మొదలెట్టేడు.

"ఇదుగో- నీ బతుకు సంగతి నాకెందుగానీ- ముందు- మా గట్టుని మాత్రం తవ్వొద్దు- వద్దన్నప్పుడు తవ్వావో— తాపులు తగుల్తాయి" అని పట్నం పేషను బుస్కోటేసుకున్న పోజు చూపించేడు చిన్నబుగత.

ఆ మాట వినీసరికి గదబసిన్నోడు మనసు సివుక్కు' మన్నాది. "ఏటి బావూ! నిబ్బగేనేటి గటు తవ్వొద్దంతంద్రు." అని పిల్లికూనలాగ ముడుసుకుపోతూ అడిగేడు.

"ఆవున్రా! ఈ సంవత్సరం నుంచి మా పొలం దున్నడానికీ. గట్టులు వెయ్యడానికీ- చెట్టులు పీకడానికీ ట్రాక్టరు కొనుక్కొన్నాం ఇకమీదట మీ అవుసరం మాకు లేదు. ఇలా ఎలక రాకలు తవ్వడం గట్టులు పాడు చెయ్యడం. ఇంకెప్పుడైనా జరిగిందో నిన్ను జైయిల్లోను తోయిస్తాను" అని ప్లీడరు డిగ్రీ పుచ్చుకున్నానుసుమా అన్నటు ఫీలింగ్స్ చూపించేడు రాంబాబు బుగత.

'పట్నంలోను చదువుకున్నోలందరూ కొంపతీసి ఇలాటి మనుషులే అయిపోతారేటి' అని సిన్నోడు అనుకోవడమే కాకుండా ఎక్కడలేని కోపం తెచ్చుకున్నాడు.

"అయితే మావేటి సేసినాం బావూ? మీ బూవులడిగామా మీపుట్ల లడిగినామా? అప్పుడు టాక్టరెట్టి బూవుల్ని దున్నించుకొని మునుపుకంటా మూడొంతులు ఎక్కువ పంటలు పండించుకుంటారు. ఆ పంటలు మావిచ్చీమని అడుగుతావా ఏటి బావూ? ఒకేలడిగినా మీరిచ్చిత్తారేటి

బాపూ!? మీ గాదెలు నిండా మీరు దాన్నెం పోసుకోగా ఇలాంటి గట్టు రాకళ్ళల్లోను ఇన్నిగల్లు దాన్నెం ఎలకలు దాచుకోని తినీగా ఆ మిగిల్ని గింజలకి ఈ గట్టు పొద్దల్లా పొడిత్తే- ఎన్ని గింజ లొత్తాయో- ఎన్నిగింజలు బుగ్గిలోను కలిసి పోతాయో. సెప్పనేవు అలా పింటి గట్టులు పది రోజులు తవ్వితే పది కుంచాల దాన్నెం మా బతుకులాంటి బతుకు బతక డానికి వత్తాయని పూర్వం కానించీ- మీ పెద్దోలు- మా పెద్దోలుకు వదిలీసినారు బాపూ! ఇప్పుడు మీ సదువుకున్నోలు పుట్టి పుర మిసన్లు తెచ్చి ఆ బతుకూ బతక నివ్వరేటి బాపూ!?" అని మొఖం మీద కత్తేసి నరికినట్టు అడగాలనుకున్నాడుగాని. అలగడిగితే ఎదిరించడం అయిపోతాదేమో అని అడగలేకపోయేడు సిన్నోడు.

అంతేకాకుండా గునపాం(వూ- పారా— క్రా పట్టుకోని మెల్లు కిందకి దించుకోని- ఆ ప్రక్కన పదడుగు దూరంలోవున్న ఒంటి మా(విడి చెట్టు కిందకి వెళ్ళి పోయాడు.

రాంబాబు బుగత వరిసేని బల్లతో కల్లా నికి వెళ్ళిపోయాడు—

గదబసిన్నోడు బెంగల్లా మరేటికాదు- సిన్నబుగతను ఎదిరించినట్టు- పెద్దబుగ తకు తెలిస్తే-సిన్నోడి ప్రాణాలు వుంటాయో పోతాయో అన్నదే తన భయం.

పెద్దబుగతంటే ఆ వూర్లో ప్రతివాడికీ ప్రాణసంకటమే- పెద్దబుగత ధర్మయోధులతో పోల్చుకుంటే యుద్ధరంగంలో ధర్మరాజు లాటోడు. సంఘపరంగా ఆలోచిస్తే గుర్రం నోటి లోని కళ్ళెం లాటోడు.

ఒకమాటు ఇలాగే - బుగత బాబు కొబ్బరితోటలో గాలిదెబ్బ తగిలి - చెట్టు నున్న ఒక కొబ్బరికాయ రాలి నేలమీద పడింది. అప్పుడే ఆ తోట ప్రక్క వెళ్ళి వెళ్తున్న పశువుల కాపరి ఆ కొబ్బరికాయ గాలికి రాలి దొరికిందని తీసేడు.ఆ కుర్ర వాడు గాలికి రాలిన కొబ్బరికాయే కదా, అని సరదాపడి రాయిమీద చిదగగొట్టి తినేసేడు.

ఆ విషయం పెద్ద బుగతకు తెలిసింది. పంచాయితీకేసి కుర్రవాడ్ని పిలిపించేడు తన వుంపుడు కత్తెల్లా వుంటున్న నలు గురు పెద్ద మనుషుల్ని తన ప్రక్కని కూర్చోబెట్టుకొని పూరంపర్నీ రమ్మని దర్మం చెప్పడం ప్రారంభించేడు.

"ఈ కుర్రవాడు నా కొబ్బరితోటలో దొంగతనంజేసిన కొబ్బరికాయ-కొట్టుమీద కొంటే అర్ధరూపాయే అవుతాది. అయితే ఆ కొబ్బరికాయ ఆ కుర్రాడు తినేసేడని నాకు కోపంలేదు ఆ దొరికిన కొబ్బరికాయ నా యింటికి తెచ్చి ఇచ్చిస్తే - అది మంచి పనిగా వుండేది. ఆ మంచి పని గ్రామంలో నలుగురూ చూస్తే వాళ్ళందరూ అలాగే మంచిగా బతకడం నేర్చుకుంటారు. అలా కాకుండా ఈ కుర్రవాడు తినీసేడు కాబటీ అది తప్పే. ఆ తప్పుకి తగ్గ శిక్ష వెయ్యక పోతే రేపొద్దున గ్రామస్తులందరూ ఏ వస్తువు దొరికినా- తినడం- తీసుకోవడం నేర్చుకుంటారు గాని, తిరిగి ఇవ్వడం అల వాటు పెట్టుకోరు- ఇప్పుడీ మాలగుంట డికి అందుకు తగిన శిక్ష విధించబోతు న్నాను. ఆ శిక్ష కళ్ళతో చూసినోలకి కష్టంగా వుండొచ్చు - అంత పెద్ద శిక్షేటని కొందరి మనసులు బాదపడొచ్చు - మనం నరులం గనక నాలుగు రకాలుగా అనుకో వచ్చు. నే నేసిన శిక్షకి బాదపడింది ఈ గుంటడైనా - ఆడికేసిన శిక్షను చూసి ఆడితోటి పిల్లలందరూ భయాన్ని తెలుసుకోని బాగుపడతారనే నా నమ్మకం. ఏటంటారు పెద్దలూ?" అని ప్రక్కనున్న పెద్దమనుషుల దుక్కు చూసేడు.

ఆ మొగమాటం వూరు పెద్దలు ఆ నేరానికి తగిన శిక్ష విధించాలన్నారు. ఆ పని కానిమ్మని బుర్రలు తిటపటా యించేరు.

"శిక్షకల్లా మరేటి నేదు సింకి మంకి గుడ్డ పీలికలు తెచ్చి- ఆ గుంటడికి ఏలు కాలకుండా- ఏడెక్కనటు- ఆ అయిదేలుకీ దల పరగా సుట్టీ కసింత కిర్సనూని పోసి అగ్గిపుల్లగీసి అంటించితే సాలు" అని తాఖీదు రాసినట్టు చెప్పేడు- రామ్మూర్తి బుగత-

కాని ఆ పిల్లడికి ఏలు కాల్చడానికి మానాభిమానా లున్నవారికి మనసొప్పడం లేదు. దయున్నవారికి ధైర్యం చాలింది కాదు.

అది గ్రహించిన రామ్మూర్తి బుగతే ముందుకొచ్చి "ఓరె సొచ్చునాకొడకల్లారా! ఒడ పిక్కురు గుంటడికి ఏలుకాల్చడానికి ఎలవెలమని తెల్లమొఖం పడినోలు వూర్ని మీరేటి బాగు సేత్తార్రా- పదిమంది బాగుపడే అవకాసెం వున్నెప్పుడు ఒక్కడు బాద పడతన్నాడని కనికారం సూపించితే- ఆ ఒక్కడే బతికిపోయి పదిమందీ పాడై పోతారు" అని సింకి గుడ్డ పీలికలు తెప్పించీ పిల్లడికి రెండు చేతులూ తాడుతో కట్టి ఏలుకు గుడ్డలు చుట్టి కిర్సనాయిలు పోసీ-అగ్గిపుల్ల గీసీ - అంటించేడు - అంటీ అంటడమే గాలికి మరీ రాజుకున్న ఆ మంటలు ఆ కుర్రవాడి ఏలును చుర్రు చుర్రుమని కాలుస్తుంటే ఆ కుర్రవాడు ఆ ఏలును దులపరిస్తూ మొర్రో కిర్రోమని ఏడుస్తూ "తై తై తై" మని గెంతడం. ఎగరడం ప్రారంభించేడు. అలా పది పదిహేను నిముషాల వరకూ ఆ గుడ్డలు కాలి ఆ ఏలుకు పొక్కులు పుట్టించేయి.

బాధతో, భయంతో కూడుకున్న ఆ దృశ్యాన్ని అక్కడున్న ఆడా, మగా చూడ లేక వాళ్ళ కళ్ళంట కన్నీరుకూడా కార్చ


నెలకు రు. 1000/- సంపాయించండి

ఎలక్ట్రిక్ అండ్ రేడియో గైడ్

ఎలక్ట్రికల్ మెకానిజం, హోమ్ వైరింగ్ వగైరా మరియు రు. 35/-లలో రేడియోను ఎలా తయారు చేయాలి, చిన్న పెట్టుబడితో ఇంటివద్ద మరమ్మత్తులు తెలుసుకొనేందుకు ఉపయోగపడే చిత్రములతో కూడిన పుస్తకం ధర రు. 12/- పోస్టేజి 2/-. 300 డబ్బు సంపాయించే రహస్య పథకం 15/-.

VANDANA BOOK DEPOT
Rafat Ganj, Aligarh.

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

మా చికిత్సవల్ల తెల్లమచ్చలు గల వారికి పూర్తిగా నయం అవడం ద్వారా మా వైద్యం మంచి కీర్తిసిపొందింది. ప్రచారం నిమిత్తం ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా ఇవ్వబడును. మొదటి కోర్సుతో నే మచ్చల రంగు మారడం ఆరంభమవు తుంది. జబ్బు వివరాలు వ్రాయండి.

GAUTAM CHIKITSALAYA
(S-DD)
P.O. KATRI SARAI (GAYA)

డా॥ పి.వి.కె.రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్-వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్న దగుట, శీఘ్ర స్కలనము- శుక్లనష్టము, సుఖ రోగము లకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700.

SUVARNA

డానికి భయపడి కిక్కురు మనకుండా ఎక్కడివాళ్ళు అక్కడనుండే ఇళ్లకు వెళ్ళిపోయారు.

* * *

ఇంటికి వెళ్తున్నాడేగాని - ఈసంగతి పెద్ద బుగత - రామ్మూర్తికి తెలిస్తే- ఆకొబ్బరికాయ తగువులాగా - ఈతగువూ చేసేత్తాడేమో అని. సిన్నోడు మనసులో ఆమేర మాత్రం - బ్రహ్మరాక్షసి ముల్లు గుచ్చినట్టు గుచ్చుతుంది

గదబసిన్నోడు అనుకున్నట్టే ఆసాయంకాలం తగువుకు రమ్మనమని పట్నంలో కోర్టుపని చూసుకోనొచ్చిన రామ్మూర్తి బుగత ఆ వూరు బారికోడుచేత గబ బోలస- సిన్నోడింటికి కపురు పంపించేడు.

కానీ !

ఆ తగువుకి గదబ సిన్నోడు రాలేదు.

ఆడిపెళ్ళం కంజిరమ్మబయల్దేరివచ్చింది.

పంచాయితీ పెద్దలమధ్య కూర్చున్న పెద్ద బుగత- అలా నడిచివస్తున్న కంజిరమ్మను చూస్తుంటే- ఉని పుల్ల తాటి దూలమై తన మీద పడుతున్నట్టు. పాము కన్నుమీద చీమ కరుస్తున్నట్టు తనకు జరగందేదో జరిగిపోతున్నట్టు కాలం అడ్డంగా తిరిగిపోయి. ఆకాశం బొమ్మల్లు పడిపోతున్నట్టు వున్నట్టుండి వేదాలు చెప్పిన ధర్మాలు చెరిగిపోయి. తెల్లకాగితాలు మిగిలిపోతున్నట్లు తన భయం తననే తింటుంది.

తగువుకి ముద్దాయి రాకుండా. ముద్దాయి తరుపుని వేరొక మనిషి రావడం వూర్లో ఇంతవరకూ జరగలేదు. అందులో మొగుడు తరుపున పెళ్ళం రావడం మరీ తిరకాసుగా వుంది.

ఈ తిరకాసు వూరోలుకి ఏ మాత్రం తెలిసినా ఈ పొరపాటు తనకు వ్యతిరేకంగా జరుగుతుందని వూర్లోవాళ్ళు గ్రహించి భయ భక్తులు లేకుండా వ్యవహరిస్తే.

తాను జనాన్ని దోచుకున్నట్టు కొన్నాళ్లకు జనం తనని దోచుకోక మానరు.

అలా వీళ్ళేదు !

కష్టపడేవాడు. సంపాదించకూడదు.

సంపాదించేవాడు - కష్టపడకూడదు.

కష్టపడకుండా సంపాదించే స్వేచ్ఛ- దోపిడీదారునుకుండాలి. ఆ స్వేచ్ఛను కాపాడేందుకే - శిక్షలూ - జైయిల్లూ - పురికంబాలు.

కంజిరమ్మ వచ్చి - రామమందిరం - పందిరి రాటకాడ నిలబడింది.

మొగమాటం పెద్దలమధ్య కూర్చున్న పెద్దబుగత-గద్దించి-అడగాలనుకోని కోపం బయటపడితే - లాభం లేదనుకున్నాడు.

"నీ మొగుడు - రాకుండా నువ్వెందుకొచ్చావే-తగువుకి ? కంజిరమ్మ తగువుకి రావడం తప్పని అందరూ తెలుసుకోవాలన్నట్టు అడిగేడు.

"సజ్జొరమొచ్చింది బావూ- రానేకపున్నాడు" అని గదబసిన్నోడు తగువుకి రావడానికి భయపడి చెప్పినట్టే చెప్పింది కంజిరమ్మ.

కంజిరమ్మ అన్నమాట తగువు చూడ్డానికి వచ్చిన చిన్నా పెద్దా విన్నారు. అక్కడే గాడిపక్కని నాగలేని బండి మొగమీద కూకున్న కొందరు,

"అంతే పెద్దబుగత మాట గదబ సిన్నోడు. మెడ్డీసినాడని మీరు."

"బంచెత్ మంచిపని జెసెండు. మొగోడంటే అడ్డా-మనం- ఎంతమందెంవుంటే ఏరా ?" అని అనుకుంటున్న మాటలు గాలి మోసుకొచ్చి బుగత చెవుల్లో పోసేసరికి– బుగత మరీ రెచ్చిపోయాడు.

"నమ్మిండీ మాతురా- నీ మొగుడికి జొరమైతే ఆడే వచ్చి నాకు జొరమని- నాతోని సెప్పాలకాని- నిన్నా పంపుతాడు- నాను పుట్టి ఇంతోడ్నయ్యానుగాని- ఈ రామ్మందెరం మీదకి ఆడదాయి తగువుకి రావడం నా నెప్పుడూ ఎరగను. ఏటంతారు పెద్దలూ?"

ఆ దగాకోరు పెద్దలు "అవునవును. మావుకూడా ఎప్పుడూ ఎరగవూ" అని కంజిరమ్మది పెద్ద తప్పే నన్నట్టు గంగిరెద్దుల్లాగ తలలూపేరు.

"అంతేకాదు ఇప్పుడీ కంజిరమ్మసేసిన ఈ కంగాలీ పనికి ఏదో ఒక శిక్ష ఎయ్యకపోతే ఈ కంజిరమ్మలాగే రేపొద్దున మనూ రాదోలందరూ మొగులు బదులు ఆడోలు తగువులకి రావడం అలవాటైపోతాది. ఆ అలవాటు పడకుండా దీనికీ- ఆలకీ బుద్ధి రావాలంటే ఈ కంజిరమ్మకు తగినశిక్ష విధించాలి. ఏటంటారు పెద్దలూ" అని బుగత సల్లసల్లగా ఆ వూరు పెద్దల గుండెలో వడినట్టు మాత్రవేసేడు.

ఇలాంటి తగువుల సందర్భంలో అవతల వాడిని వూగించీ వూగించీ అనరాని మాట్లనీ ఆమనిషికి కోపం తెప్పించీ అతనిచేత లేనిపోని మాటలు అనిపించీ తిరిగి అతడే తప్పుడు మాతలు కూస్తున్నాడని తగిన శిక్షను విధించడంలో ఘనుడనిపించుకున్న ఒక పెద్దమనిషి.

"ఆఁ.... శిచ్చకల్లా ఏటుంది బావూ అలా పింటి దానికి గుండాలిప్పేసి దిగంబరంగా పంపించీసినా తప్పులేదు. ఇహి హిహి-" అని గమ్మత్తుకి అనీసినట్టు అనీసి దొంగనవ్వు నవ్వాడు.

అలాంటి పనులు ఆడదానికి చేస్తే జనం

చక్కటి అవకాశం ది 1-12-78 నుండి త్వరపడండి

VIMAL
A RELIANCE PRODUCT

రు. 15000 ల
విలువైన 400 ల బహుమతులు

అనుభూతికి ప్రతిరూపం
సోయగాలకు సొగసులు
విమల్ వారి వస్త్రములు

ఆరాధన కొత్తగూడెం లో ఖరీదు చేసిన
ప్రతి 50 రూపాయలకు ఒక బహుమతి
కూపను పొందండి.

## సుభాషితాలు

దరిద్రానికి ఐద్ధకం కూడా తోడయితే ఇక ఆ రోగానికి మందులేదు.

—ఇస్మాయిల్-ఇబ్న్-అబీబకర్

* * *

అందరినీ ప్రేమించు. కాని కొందరినే నమ్ము.

—షేక్స్పియర్

* * *

నడవడి అనే అద్దంలో ప్రతి మనిషీ తన రూపాన్ని చూపుతాడు.

—గేటే

* * *

ఎప్పుడూ ఆలోచించనివాడు ఎల్లప్పుడూ మాట్లాడుతుంటాడు.

—'ఫ్రాయిడ్'

* * *

ఎక్కువగా ఆలోచించు. తక్కువగా మాట్లాడు. మరీ తక్కువగా వ్రాయాలి.

—ఫ్రాన్సు సామెత

* * *

జీవించే కళ తెలిసినవాడే ఋషి.

—స్వామి రామతీర్థ

* * *

ముఖానికి అందమైన రూపం కాంతి.

—బైనింగ్

* * *

మనిషి తనకు తానే శత్రువు

—పెట్రార్క్

* * *

పేదవాడు కొన్ని, భోగి చాలా, దురాశాపరుడు అన్నీ కోరతాడు.

—కౌలీ

* * *

కష్టాలు 'మనుషుల్నీ' సుఖాలు 'రాక్షసుల్నీ' తయారు చేస్తాయి.

—విక్టర్ హ్యూగో

సేకరణ : గోరంట్ల వాణీదేవి

కాడ మాట కాసిత్తామని "తప్పు. తప్పు" అన్నట్టు ముక్కుమీద వేలి పెట్టుకున్నాడు అందుకూ చూసినట్టు ఆ బుగత-

ఆ మాట కంజిరమ్మకు మాత్రం మాసెడ్డ బాదనిపించింది. తనకు మాన భంగం జరిగిందానికన్నా ఘోరమనిపించింది. కంజిరమ్మకూడా కుక్కకాటుకు చెప్పుదెబ్బ కొట్టినట్టు.

"గుండాలిప్పిన నా కొడుకుని గోల్తోని బిక్కరీసి సంపీనా!" ఆమాట అన్నోడు నాలికమీద చురకేసినట్టు అనిసింది.

చూసేరా నలుగురిలో ఆ గదబదాయి నన్నెంతమాట అనిసిందో అన్నట్టు.

"ఏటన్నా వేటన్నావే- గదబ నమ్మిడీ-కొతరా నన్ను గోల్తోని బిక్కరీసి సంపిత్తావా? మల్లీ ఆ మాటనిమే" అని కలబడి కొట్టినట్టు నిలబడారు ఆ పెద్ద మనిషి.

"ముందు నువ్వే టన్నావోయ్! నా గుండా లిప్పుతా నంతావా. మల్లీ ఆ మాటని మోయ్. నానూ సూత్తాను" అని నువ్వెంతో నేనూ అంతే అన్నెట్టు అనిసింది కంజిరమ్మ.

"పెద్దోడు గనుక అంతే అంతాడే- ఆ మాత్రం మాట కాయనేవేటే కలబడిపోత న్నావు. తన్నినోడు నేకపోతే సరి" అని రెండో పెద్ద మనిషి మొదటి పెద్ద మనిషికి సపోర్టు చేసేడు.

"ఆఁ ఏటి బావూఁ ఆ ఇది. పెద్ద మనిసైతే కోకలిప్పుతానూ, రవికి లిప్పుతానూ అంతాడా. ఆమాట అతగాడు అనడం తప్పని అడగరేటిబావూఁ" ధర్మం ఇద్దరికీ సమానమన్నెట్టు అడిగింది కంజిరమ్మ.

"నాయిట్టవేఁ ఇప్పితే ఇప్పుతాను. ఆ మాత్రం బరించలేని దానివూఁ తగువు కెందుకొచ్చినావే? కోక నానాగుతాను నువ్వేటి సెత్తావో సూత్తాను" అని బొడ్డు కొంగు పట్టి ఎక్క లాగేడు మొదటి పెద్ద మనిషి.

ఆ నాగిన కొంగు నడిబొడ్డును పెట్టి నాగొక్కటి కొట్టింది కంజిరమ్మ.

"అమ్మ మొగోడంత మొగోడ్ని కొడతావే? నన్ను కొట్టిమైతే. సూత్తాను" అని ఎనక కుచ్చుగుండారు ఎక్కలాగేడు రెండో పెద్దమనిషి.

కంజిరమ్మ భద్రకాళిలా పడి ఆ పెద్ద మనిషి బుగ్గ మీద బంటి బిక్కరీసినట్టు బిక్కరీసింది.

చూస్తే మరి లాభంలేదని ఆ వున్న ఇద్దరు పెద్ద మనుషులు గ్రామ పెద్దల మంటే బయంలేని పనైపోయిందని ఆ పెద్దలకు మద్దతుగా ఎల్లి పిశాచుల్లా ఆ నలుగురూ కంజిరమ్మ కోకని ఎనకా ముందూ ఎక్కలాగుతుంటే కంజిరమ్మ కలకత్తా కాళికలాగ - దొరికినోడు నల్లా బరికెలూడుతున్నట్టు బక్కరు ... నె వుంది. ఆ చుట్టూ మూగివున్న చిన్నా పెద్దా వెనక్కి తగ్గుతున్నారు. అంతలో ఆ మూర్ఖుల రాక్షసత్వానికి కంజిరమ్మ కోక ఆమె శరీరం మీదనుండి జారిపోతూ చిరిగిపోతూ వూడిపోతుంటే బట్టలేని ఆమె శరీరం ఇతరులకు అగుపించకుండా అక్కడనుండి దాటిపోవాలని అడ్డలేని ఆమె చేతులతో అడ్డుకుంటూ సిగ్గుపడి వూరవతలకు పారిపోయి దొంకల్లో తుప్పల్లో దూరిపోయి ఆకులతో ఆమె శరీరాన్ని కప్పుకొని గదబొలస చేరుకుంది.

బుగతకు మహాసంతోషంగా వుంది తన ప్రయత్నం లేకుండా తన మీదకు రాకుండా తన మనసులోవున్న ద్వేషానికి మనవి చేసుకున్నాడు.

కంజిరమ్మకు జరిగిన దుష్ట చర్యను చూసి వూరంతా మూగపోయింది.

* * *

వూరు మేలుకుంది.

అలవాటు ప్రకారంరామ్మూర్తి బుగత తుపాకులో తొటాపెట్టి పొలంచుట్టూ షికారు తిరగడానికీ, అవుసరమైతే సరదా పుడితే నీల కోనేరులో నీటి బాతులు కాల్చడానికి బయలుదేరాడు. మనసులో ఆ రోజు గదబొలస వెళ్ళి గదబ సిన్నోడిన్ని జడగొట్టాలని తలంపు పెట్టుకున్నాడు.

పొలంలో పచార్లు కొట్టిన బుగత నీటి గోర్జిలోకి వచ్చేసరికి గదబొలస కనిపించింది. అరికాలు మంట పుట్టింది.

గదబొలసలో ప్రవేశించేడు రామూర్తి బుగత ఎదురైన పెద్దా చిన్నాచేత నమస్కారాలు అందుకుంటున్నాడు. యౌవ్వనంతో వున్న కొంత మంది స్త్రీలు గుడిశెల్లో వుండి. తొంగి తొంగి చూస్తున్నారు. మదించిపోయున్న రామూర్తి బుగత బతుకు ఎంత బాగుందో అని ఆ బతుకు బతకాలనుకుంటున్నారు. అందులో ఆ తుపాకి భుజంమీద వుండడం రామూర్తి బుగత మరీ గొప్పవాడులా కనిపిస్తున్నాడు కొందరికి.

రామూర్తి బుగత సిన్నోడింటిముందు నిలబడి.

"ఒరే సిన్నోడా" అని కేకవేసి పిలిచేడు.

"వత్తన్నాను బాబో" అని సిన్నోడు సింకిగుడ్డ కప్పుకోని భయం ఎక్కువైనందున చలీజ్వరం వచ్చేవాడిలాగ వణుకుతూ వచ్చి దండంబెట్టి నిలబడ్డాడు.

"నీ వంక దండాలు నాకాడ పనికి రావురా నంజికొడకా పెద్దనాయురాడ్ని పంపించినట్టు తగువుకి నీ పెళ్ళాన్ని పంపించుతావా?

జొర మెచ్చిందని బొంకుతావా? అప్పుడె కళ్ళు నెత్తికెక్లేయేత్ర వొడుద్దునాపోటు" అని తుపాకీ తిరిగేసి మడంతోని సిన్నోడు సిరిపక్కని ఒక్కపోటు పొడిచేడు.

"నా నేటి తప్పు సేసినాను బావూ- నా ఇంటికిలిపొచ్చి కొడతంద్రు?" అడిగితే లాభం లేనట్టు అడిగేసేడు సిన్నోడు.

"పసువుల్లా టోడ్రా మీరు కొడితేగాని మీకు బుద్ధి రాదురా నా కొడకా" అని లోకానికి తెలిసినటు తనమాట కాదన్నాడని బాధపడుతూ మరొక్క తాపు తన్నాడు బుగత. అలా జడగొట్టి తన కాలుమీద పడినట్లు లొంగదీయాలనుకున్నాడు.

"నాను సేసిన తప్పేటి బావూ?"ఎదురు ప్రశ్నవేసేడు సిన్నోడు. నామాటనేకుండా నామడిగట్టు తవ్వావు నాకొడుకు మాటని కూడా కొట్టి పారెసేవు. పంచాయితీ పెట్టి తగువుకు రమ్మంటే నాఖాతరు లేకుండా నీ పెళ్ళాన్ని పంపించినావు. వూర్లోను నాపరువు తియ్యడానికి. నువ్వుచేసిన ఈ పనులు చాలవురా బంచేత్."

"పెతి సంవత్సరం మీగటు తవ్వుతున్నానంతే వుడువు లుడిసినప్పుడు కూలి తీసుకోకుండా ఆ గట్టు కిదతన్నాను ఆమాట సెప్పవేటిబావూ. మీరు పెద్దోలని పెతీదానికీ మమ్మల్ని నొంగిపొమ్మంటారు". కాలు పట్టుకో నన్నట్టు పెడసరంగా చెప్పేడు సిన్నాడు.

సిన్నోడు కొరకొయ్యిలాగ తయారయ్యాడన్న సంగతి బుగత పూర్తిగా గ్రహించాడు. తుపాకితో కాల్చి చంపుతానని జడగొట్టి తన కాలు మీద పడినట్లు ఆ వూర్లో వున్న వాళ్ళందరూ చూడాలని సిన్నోడు గుండెకు గురిపెటి.

"సూద్రైతే నంజికొడుకా నిన్ను సెమించమని నాకాలు మీద పడితేపడ్డావు నేదంతే పిట్టని కాల్చినట్టు కాల్చిత్తాను" అని తుపాకి ఎత్తి ఒంటికన్నుతో మాసేడు.

బుగతోడు నిజ్జగే కాల్సేసినా కాల్సిత్తాడని సిన్నోడు తన ప్రాణం తాను కాపాడుకోవాలని గుభీమని ఒక్క గెంతు గెంతి బుగత సేతుల్లోని తుపాకి లాక్కోబోయేడు.

సిన్నోడు గెంతడం తుపాకీ నాక్కోవడం ఆ వూరందరూ చూడడం బుగతోడు చూసేడు-ఇప్పుడు తనకు మరీ అవమానమనిపించింది. అప్పటికే మండిపోయి వున్న బుగత చిన్నోడిని ఒక్క విసురు విసరి తుపాకీలాగి పక్కకి పేల్చి జడగొట్టాలని ఎక్కు నొక్కేడు.

ఆ తుపాకీ శబ్దం కొండల్లో ప్రతిధ్వనించింది. గదబొలస పంచల్లోవున్న ప్రతి మనిషికి వినిపించింది. గదబ సిన్నోడు మాత్రం తోటా దెబ్బతగిలి తన గుండెనుండి కారుతున్న రక్తం మడుగులో గిడ గిడ తన్నుకుంటూ కాళ్ళు. చేతులూ కొట్టుకుంటూ ప్రాణాలు పోడానికి ఇష్టపడక భూమిని గట్టిగా పట్టుకుంటూ చేతికి దొరికిన గడ్డినీ. పెడ్డనీ నొక్కుతూ, బెక్కుతూ, బెక్కుతూ మట్టిని రక్కుతూ ప్రాణాలు విడుస్తున్నాడు.

అంత దూరాన ఆవుల సాల్లో గొలుసు కట్టులుమీద వుండి నీడలో నిద్ర తీస్తున్న తన పెంపుడు కుక్కలు సిన్నోడిని చూసీ చిన్నోడు శరీరంమీద రక్తం చూసీ తమ యజమాని ప్రమాదంలో వున్నాడని గ్రహించి బౌబౌబౌ మంటూ ఆ ఇనప గొలుసును బిగబెట్టి తెంపబోతున్నాయి. కట్లు విప్పేవారుంటే ఆ బుగతని ముక్కముక్కలు కిరుస్తామన్నట్టు ఉడపీకమీద కట్టును ఇదలగించుతూ అరుస్తున్నాయి.

ఆ వలస గుడిశెల్లో నుండి జనం బిక్కపోయి చూస్తున్నారు ఏం చెయ్యాలో వాళ్ళకు తోచడంలేదు.

ఆ కుక్కలు మాత్రం "మీకు చేతగాకపోతే మాకు కట్టిన కట్లు ఇప్పండ్రా - రండ్రా అలా చూస్తారేంట్రా మనల్ని పెంచినోడు - మనూర్లోను వుంతున్నాడు" అన్నట్లు ఆ కుక్కలు ఆ బుగత మీదకు వురుకుతూ కయ్ కయ్ మని గెంతులేసి రస్తుంటే-

"ఆ కుక్కలకున్న ధైర్యం మనకు లేదా" అని ఆ గదబొలస గదబలకి ఆ కుక్కలు చూపిన పౌర్షం అలా అనిపిస్తుంది.

ఒక యువకుడు అక్కడే మామిడి దుక్కను ముక్కలు చేస్తున్న గొడ్డలిని గోరుతో దారు కీడేడు.

ఆ పక్కనే పంచ వెనకనున్న చెట్టు కత్తి దుక్కు మరో యువకుడు చూపును సారించేడు.

ఒక ముసలివాడు మూలనున్న దుడ్డు కర్ర తీసేడు.

కోతకి కొడవలి తీసుకువెళ్తున్న ఒక యువతి ఆ కొడవలి పిడిని పిడికిళ్ళు బిగించింది....? ★

## గాథావళి:

# డ్రై జిన్ : వెట్ మనీ

సుప్రసిద్ధ ఉర్దూ మహాకవి ఫిరాఖ్ (పూర్తి పేరు: రఘుపతి సహాయ్ ఫిరాఖ్ గోరఖ్‌పూరీ) ఒక యెండకాలపు పగటిపూట ఢిల్లీలోని ఒక వైన్ షాపులోకి జిన్ కొనడానికి వెళ్ళాడు. డ్రై జిన్ ఒక సీసా యిమ్మన్నాడు. షాపువాడు ఇచ్చాడు. ఢిల్లీ ఎండ గ్రీష్మంలో భయంకరంగా వుంటుంది. తన జేబులో నుంచి చెమటకు తడిసిన కరెన్సీ నోట్లు తీసి ఇచ్చాడు ఫిరాఖ్.



"తడిసిపోయిన నోట్లు ఇచ్చారేం?" అని అడిగాడు షాపువాడు.

'డ్రై జిన్ కొన్నాను, వెట్ మనీ ఇచ్చాను' అన్నాడు.

షాపువాడు మారు మాటాడకుండా తడి నోట్లు పుచ్చేసుకున్నాడు.

—దాశరథి

SEALED PACKING ... TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs.: SEENU & CO., MADRAS-21